Regd. No. H/NL 28

ఏడు ప్రతి 50 పైసలు

శుక్రవారం 23-9-1977



ఫోన్ : 1896

మార్పునైన డిజైన్లలో మీ పిల్లలకు సరిపడు బాబా సూట్స్, ఫ్రాక్స్, షైక్‌లాన్ సెట్లు సరసమైన ధరలలో లభించును.

యూసఫ్ డ్రస్సెస్

19, వెంగళరావు బిల్డింగ్స్

ట్రంకురోడ్డు - నెల్లూరు



# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 37



టెలివిజను

ధరలలో ఊహించలేని గొప్ప తగ్గింపు

సంప్రదించండి : ఫోన్ : 935

ఎ. బి. టెలివిజన్

A-9, అరవిందొనగర్, నెల్లూరు.


# కొండనుత్రవ్వి ఎలుకను పట్టింది జనతాపార్టీ అగ్రనాయకత్వం!



జనతాపార్టీ అధ్యక్షుడు
శ్రీ తెన్నేటి విశ్వనాథం

(మా ప్రత్యేక రాజకీయ విలేఖరి)

జనతాపార్టీ అధిష్ఠానవర్గం కొండను త్రవ్వి చివరకు ఎలుకను పట్టినట్లు రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా తెన్నేటిని కట్టబెట్టింది. ఎక్కడా గత్యంతరంలేకపోతే అక్కమొగుడేగతి అన్నట్లు చివరకు తెన్నేటినే వరించాల్సి వచ్చింది. ఎందుకంటే మిగతా అభ్యర్థుల పేరు ఎవరుచెప్పినా మిగతావాళ్ళు ఎవరూ ఒప్పుకోలేదు.

తెన్నేటి విశ్వనాథం అధ్యక్షునిగా ఆరుగురు కార్యదర్శులతో కేంద్ర జనతా పార్టీ నాయకత్వం ఒక కమిటీని ప్రకటించింది. అన్నాళ్ళుగా అధ్యక్షపీఠాన్ని ఆశించినవారినంతా కార్యవర్గంలో యిరికించారు. బ్రహ్మాండమైన ప్రయత్నాలుచేసిన గౌతు లచ్చన్నకు ఉపాధ్యక్షపదవి దక్కింది. లక్ష్మీకాంతమ్మ, సదాలక్ష్మి కార్యదర్శులయ్యారు. కార్యదర్శిపదవి తన అంతస్తుకు మరీ చిన్నది కాగలదనుకొని ఆమె వెంటనే వద్దన్నది. అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆమె ఉండక తప్పదనడంచేత ఆమె పేరుకూడా చేర్చారు. కాని వెంటనే రాజీనామా యిచ్చింది.

సభ్యత్వానికి రాజీనామాచేశారు. పామరుల దృష్టిలో, సామాన్యుల ఆలోచనలో జనతాపార్టీ సంపూర్ణ విప్లవానికి కృషి చేస్తున్నదనే అభిప్రాయం ఉంటే మూర్తిరాజు ప్రకటనల అంతర్యం ఏమిటో? తర్వాత ఆరుగురు కార్యదర్శులలో లక్ష్మీకాంతమ్మ, సదాలక్ష్మి, చంద్రధర్, వి. రామారావుకూడా రాజీనామా చేసారంటే ఇక ఈ ఇనుక మేడ ఎన్నాళ్ళుంటుందో తెలీదు.

తెన్నేటిని అధ్యక్షుణ్ణిచేయాలని ప్రధాని మొరార్జీ సూచనట. పార్టీకు, గ్రూపులకు అతీతంగా వ్యవహరించగలడని ఆయన అభిప్రాయం. ఆయన ఈమందలను ఎలా మళ్ళించుకొని వస్తాడో చూడాలి. లేక స్వాతంత్ర్య దేశాలలాగ అభిమానపరుడయిన వ్యక్తిగా సహచరుల సహాయ నిరాకరణను సహిస్తూ కాలాన్ని నడుపుతాడా?

రాష్ట్రంలోగల జనతాపార్టీకార్యకర్తలు ఇంకొక పక్షంలో ఎలాగూ అన్నీ తెలుస్తాయికదా! ఈలోగా మంత్రాలయంలో రాఘవేంద్రస్వామిని, శ్రీశైలం మల్లికార్జునస్వామి, తిరుపతి వెంకటేశ్వర్లను, గవర్నరుగానే సందర్శిస్తారు. శృంగేరి మఠాధిపతి ఆశీస్సులు కొరకు! ఇంతకూ చెన్నారెడ్డి వచ్చి జనతాపార్టీలో చేరినా మళ్ళీ కొత్త కమిటీ వస్తుంది. ఈ లిస్టులోలేనివారు ఆ కమిటీలోనుండే అవకాశంవుంది కనుక జనతా కార్యకర్తలు నిరాశచెందనక్కర లేదు.

ఇది యిలాగ వుండగా రాష్ట్రకాంగ్రెసు పునర్వ్యవస్థీకరణపై చెలరేగిన, కొంతమంది మంత్రులు లేపిన గాలి దుమారం స్థిరపడలేదు. మంత్రివర్గ విస్తరణపై తన మంత్రిమండలితో చీలికలు లేవని ఘంటాపథంగా ముఖ్యమంత్రి మద్రాసు నుండి చెప్పారు. దానికి ఆ వ్యాఖ్యానం సరిపోయిందే. అయితే పూర్తిగా యథార్థంకాదు. రాష్ట్ర కాంగ్రెసు పునర్వ్యవస్థీకరణపై వచ్చిన అభిప్రాయభేదాలయినా మంత్రుల మధ్య ను వచ్చినవేకదా! అసలు యీ సమస్యకు ఇంత తీవ్రత ఎందుకు వచ్చిందంటే కొందరు మంత్రులు ప్రముఖపాత్ర వహించడంచేతనేకదా! అసమ్మతిఅన్నా, అభిప్రాయభేదాలన్నా ఒక్కటే, కార్యదర్శులలో. కాని రాష్ట్రకాంగ్రెసు వ్యవహారాల పరిశీలనపట్ల అసమ్మతి, అభిప్రాయభేదం అంటారేగాని ఇది ముఖ్యమంత్రిపైనా, కాంగ్రెసు అధ్యక్షునిపైనా ఆగ్రహం అనేది ఎవరూ స్పష్టం చేయరు.

ఎట్లాగూ రాజధానిలో జరగబోయే అధికారుల ప్రదర్శనకు నాయకత్వం వహించడానికి రావల్సిన కాంగ్రెసు అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి తనతోకూడా కార్యదర్శి వి. వి. రాజును తీసుకొచ్చారు. రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాలపట్ల ఆగ్రహం వెలిబుచ్చిన మంత్రులతో చర్చలు ఆయనకు అప్పగించారు. మంత్రిమండలి అంతరంగిక వ్యవహారాలయితే కాంగ్రెసుసంఘానికి సంబంధంలేదని ఆయన స్పష్టీకరించారు. ఎందుకంటే కర్ణాటక ముఖ్యమంత్రి అర్స్ అయనపై ఒక నిందవేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర కాంగ్రెసు పునర్వ్యవస్థీ

-కొరవ 6 వ పేజీలో

# కాంగ్రెస్ సంక్షోభం సంతృప్తిగా చల్లారుతుంది!

కార్యవర్గ సభ్యుల లిస్టుచూస్తే జనతా పార్టీలో ఉండవల్సినపేర్లు చాలావరకు కనపడలేదు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అండదండలు యివ్వాల్సినవారు, సారథ్యం వహించాల్సినవారు కనపడలేదు. జనసంఘం సభ్యులమాత్రం దండిగావున్నారు. నగానికిపైగా వారే ఉన్నది. కొద్దిగా సోషలిస్టులు వున్నారు. ఆలాలికా చూస్తే ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర జనతాపార్టీనాయకులకు ఎవరేమిటో ఇంత వరకు అవగాహనలేదు అని స్పష్టం అవుతుంది. లోకసభఎన్నికలలో రాష్ట్రమంతా వాడేనని ప్రచారబాధ్యత తీసుకున్న టి. సి. కొండయ్య పేరులేదు. కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ జనసంఘ నాయకుడైన కొమరగిరి కృష్ణమోహనరావు పేరుకూడా కనపడదు. మొన్ననేకదా ముఖ్యమంత్రిని ఆయన ఆక్షేపించారు.


ఇలాటి కలగూరగంపను ఎన్నిక చేసుకోవడానికి ఇన్నాళ్లు ఎందుకుపట్టింది పార్టీ అధిష్ఠానవర్గానికి? ప్రకటించిన వెంటనే మూర్తిరాజు రాజీనామా పోటీ చేశారు. సైద్ధాంతిక సమగ్ర విప్లవానికి కృషి చేస్తానని జనతా పార్టీ కార్యవర్గ నిరాశతో బాధపడనక్కరలేదు కార్యవర్గంలో మరి 25 మంది సభ్యులను చేర్చుకోడానికి, ఇంకో 25 మంది ప్రత్యేక ఆహ్వానితులను ఎన్నిక చేసుకోవచ్చు. అందుకని యీ లిస్టులోలేనివారు నిరాశపడవక్కరలేదు. ముందు ముందు వచ్చే లిస్టులలో ఉండవచ్చు.

అంతేకాదు-తెన్నేటి అధ్యక్షతను నిర్మించిన యీ కమిటీ తాత్కాలికమయినదని లక్ష్మీకాంతమ్మ అభిప్రాయం. అంటే డాక్టరు చెన్నారెడ్డివచ్చి రాష్ట్ర జనతాపార్టీ నాయకత్వం వహిస్తాడని ఆమె ఉద్దేశమేమోతెలీదు.

డాక్టరు చెన్నారెడ్డి ఉత్తరప్రదేశ్ గవర్నరు ఉద్యోగానికి రాజీనామా ఇచ్చినట్లు అక్టోబరు 2న రాష్ట్ర రాజకీయ రంగంలో దూకుతాడని అధికారికంగా ప్రకటించారు. గతంలో ఆయన హైదరాబాదు సందర్శించినప్పుడు అంతరంగికులతో చర్చలలో తనకార్యక్రమం చర్చించాడేమో తెలీదుగాని బహిరంగంగా ఆయన స్థితి ఇప్పుడు గోడమీద పిల్లివాటమే.

రాష్ట్ర జనతా నాయకత్వం ఆయనకు దక్కితే ఇప్పుడు ఆ పార్టీలో వున్నవారు చాలమంది కేంద్రనాయకులకోసం పార్టీలో ఉండాల్సిందేగాని వాస్తవంగా అది వారి రాజకీయ ఉనికిగానే పరిణమిస్తుంది.


ఘాటైన సిగరెట్




అందరూ
నచ్చే పొగాకు
మెచ్చే సిగరెట్
ఇంపైన
పాకెట్
కోహినూర్

చట్టబద్ధమైన హెచ్చరిక:
సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం.

Statutory Warning:
CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

# పొట్టిరకాలకు ఎరువులకంటే వ్యవసాయ పద్ధతులు ముఖ్యం!

మంచి పంటను పండించుటకు ముఖ్యంగా సరియైన వరిరకమును ఎన్ను కోవాలి. ఏమోతాదులో ఎరువులనువేసినా పొట్టి వరిరకములు పొడుగు వరిరకముల కంటె ఎక్కువపంట నిస్తాయని పరిశోధ నలద్వారా నిరూపించబడింది.

అఖిలభారత సమన్వయీకృత వరి అభి వృద్ధి పథకంక్రింద జరిపిన పరిశో ధనల ననుసరించి దీనసారం ప్రమాణంలో వున్న పొట్టిరకాలు పొడుగు వరిరకాల కంటె హెక్టారుకు సుమారు ½ టన్ను ఎక్కువపంట నిచ్చినట్లు తేలింది. దీనసారం తక్కువగాను, ఒక మోస్తరుగాను వున్న ప్పుడు ప్రతిహెక్టారుకు ఎక్కువసంఖ్యలో, ఒత్తుగా వరిమొక్కలను నాటుటవల్ల ఎక్కువపంట లభిస్తుంది. అయాప్రాంతాల వ్యవసాయ-వాతావరణ పరిస్థితులననుస రించి ఆ ప్రాంతాలకు తగిన పొట్టి వరిరకా లను ఎన్నుకోవాలి.

## అదనులో నాటుట

మధ్యరకపు వ్యవధిలోను, దీర్ఘకాలపు వ్యవధిలోను కోతకువచ్చే వరిరకాలకు అదనులో నాట్లు పూర్తిచేయాలి. ఉదాహ రణకు ఉత్తర హిందూదేశంలోని వివిధ



ప్రాంతాలలో, సాధారణంగా జూన్‌నెల నాటికి వరినాట్లను పూర్తిచేయాలి. దీనివలన రాత్రిసమయంలో ఉష్ణోగ్రత తగ్గుటకు ప్రారంభించు సమయానికి వరిగింజలు పూర్తిగానిండి, తయారౌతాయి. జూలై-ఆగస్టు నెలలలో ఆలస్యంగా నాట్లు వేయ వలసి వచ్చినప్పుడు శీఘ్రంగా కోతకువచ్చే వరిరకాలను ఉపయోగించాలి.

## అనుసరించదగిన వ్యవసాయ పద్ధతులు

ఇదివరలో పొట్టివరిరకాలకు ఎక్కువ ఎరువులను వేసినకొలదీ ఎక్కువ పంట నిస్తాయనే అభిప్రాయంవుండేది. అందుచేత తక్కినవాటికంటె ఎరువుల సరఫరాకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరిగేది. కాని, ఇటీవలి పరిశోధనల ననుసరించి ఎరువుల సరఫరాతో నిమిత్తం లేకుండా పొట్టి వరిరకాలు తగిన వ్యవసాయ పద్ధతులద్వారా ఎక్కువపంట ఈయగలవని తేలింది. ఉదాహరణకు 4 నుండి 6 ఆకులు వేసిన ఆరోగ్యవంతమైన లేత వరినారును ఉపయోగించుటవల్ల అనారు బాగా నాటు కొని, ఏపుగా పెరిగి, ఎక్కువ పిలకలను

—కొరవ 9 వ పేజీలో

# వెంకటగిరి జాతరలో జీవకారుణ్య సంఘీయుల ప్రబోధప్రభావం!

వెంకటగిరి పోలేరమ్మ జాతర, ఆ జాతరలో జంతుబలి చరిత్ర ప్రసిద్ధం. వెంకటగిరీయులు ఏటేటా గొప్పవేడుకగా, పండుగగా జరుపుకునే ఆ జాతరలో వేలకువేల జంతువులు నరకబడుతుండేవి. ఆదురాచారాన్ని మాన్పించాలని ఆరోజుల్లో జరిగిన ఒక ప్రయత్నానికి సంబంధించిన వార్త 15-9-1932 'జమీందారీ రైతు' సంచికలో—

"ఈ గ్రామమున ప్రతి సంవత్సర మున్ను గ్రామశక్తియగు పోలేరమ్మజాతర జరుగుచుండును. ఈ జాతరకు షుమారు నాలుగువేల మేకలు, పొట్టేళ్ళు, దున్నపో తులు వగైరాలు బలియిచ్చుట కలదు. షుమారు 4, 5 సంవత్సరముల క్రిందట దున్నపోతులను నరుకుటలేదని అదిమాం ధ్యులు నమ్మెకట్టగా దున్నపోతులను నరు కుట మానివేసిరి. ఈ సంవత్సరం దక్షిణ ఇండియా జీవరక్షణసంఘంవారు మద్రాసు నుండి జాతరకు ముందుగ ఈ గ్రామము నకు వచ్చి జీవహింసచేయుట నీచకార్య మను గీతములను భజనలు జేయుచు ఉప న్యాసములు గావించిరి. పై సమాజమువారి తో పున సాయం వరదదాసుగారు వీరు లలో వచ్చుటచ్చు జీవహింసచే గలుగు చెడుగులను విపులముగా నుపన్యసించిరి. హైస్కూలు సైన్సు ఉపాధ్యాయులైన జానకిరామయ్యగారు, బలుసు మారి రాం బత్తైయ్యగారు, మొదలగు ప్రముఖులు ఈ

**'జమీందారీ రైతు' తొలిసంపుటాలలో**

ప్రచారమునకెంతయు తోడ్పడిరి. ఈ ప్రచారము ఫలితముగా వేలకొలది జీవ ములు రక్షింపబడినవి. దీనికి దక్షిణ ఇండియా జీవరక్షణ సమాజము వారెం తయు వందనీయులు.

వెంకటగిరి కుమారరాజాగారి నౌకరైన తిరుమలశెట్టి రామదాసుకు నెల 18 ఇయిదు రూపాయల జీతమును హెచ్చించినారట! జీవకారుణ్య సమాజమువారి సలహానువినక జాతరలో పొట్టేళ్ళను చంపినందుకేమో!

**టాజీమహల్ వేలం**

రాజా వెంకటకుమార కృష్ణయాచేం ద్రులవారి చెలిరెడ్డిపల్లి, పాలకొండాసత్రం అను గ్రామములన్ను రెండు బంగళాతోట లున్ను కోర్టువారివలన వేలంవేయబడగా ఏలూరు వాస్తవ్యులు తమ్మన మాణిక్యం రూ. 60,100 లకు పాటపెట్టిరి.

**తంజావూరు సభ**

తంజావూరు బ్రాహ్మణేతర మహా సభకు వెంకటగిరి ఎస్టేటు ఉద్యోగులు, వారి యిలాకావారును 30 మంది ప్రతిని ధులు పోయినట్లు తెలియుచున్నది.

**హరిజనులు**

వెంకటగిరి చుట్టుప్రక్కల పల్లెలలో యుండు అస్పృశ్యులు కొన్ని సంవత్సర ములుగా పశుమాంసము వర్జించి, తోటి వారలకు మార్గదర్శకులుగానున్నారు"

॥ ॥ ॥

ఐ.-బి. ఆర్. కాలేజి లెక్చరర్లు, వారి విద్యార్హతలు, అనుభవం, జీతభత్యాలను గూర్చి 1-10-32 'జమీందారీ రైతు'లో యిచ్చిన వివరాలకు 8-10-32 సంచికలో ఒక చిన్న సవరణ—

"గత సంచికలో వెంకటగిరి కళాశాల ఉపాధ్యాయుల చేతన విషయక వ్యాస మున లేఖకుడు కొంత పొరబడినాడు. శ్రీ రాఘవాచారిగారు 3-వ తరగతియందు ఉత్తీర్ణులైనారనుట లేఖకునికి తెలియని విష యము. రాఘవాచారిగారు ఒకటి రెండు గుణ ములలో మొదటితరగతిదప్ప రెండవ తరగతిలో అత్యుత్తమ కక్ష్యలో ఉత్తీర్ణు లైనారు. ప్రశంసనీయపత్రాలతో మదరాసు క్రైస్తవ కళాశాలలో ఉపకారవేతనమును పొందినారు. ఇక అంధ్యులు కారనుట-60 యేండ్లనాడు వారి తండ్రి యిచటకు వచ్చిరి; ఇచటనే నిలిచిపోయిరి. రాఘవాచారి గారు యిచటనేఉద్యోగియై యిల్లుకట్టుకొని నెల్లూరువారైనారు. కావున రామదాసు అయ్యంగారికున్న ఆంధ్రత్వము వీరికి లేక పోలేదని మా విశ్వాసము"

॥ ॥ ॥

—కొరవ 9 వ పేజీలో


# రాజు సాధించిన ప్రగతిలో ఐఓబి మహత్తర పాత్ర



రెండు సంవత్సరాల క్రితం ఒక చిన్న బడ్డీ మటుకేవున్న రాజు ఈరోజు నగరం మధ్యలో ఒక పెద్ద దుకాణాన్ని నిర్వహించగలగడంలో రహస్యమేమిటి?

కష్టపడి పనిచేయడం, పనిలో ముందడుగు వేయాలనే పట్టుదల, ఐఓబి సహకారము —ఇవే కారణాలు.

రాజు కార్యదీక్షను గమనించిన ఐఓబి తగిన సమయంలో అతనికి ఆర్థిక సహాయం అందచేసింది.

వ్యాపారం అభివృద్ధి చేసుకోడానికి మూడు నెలల విరామం తర్వాత సులభ వాయిదాలలో చెల్లించే విధంగా అతనికి అప్పు ఇచ్చాము.

ఐఓబి అందచేసిన సహాయంతో తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకున్న అనేకమందిలో రాజు ఒకరు.

మీరు కూడా ఐఓబి సహాయం స్వీకరించడానికి ఈరోజునే సమీపంలో గల ఐఓబి బ్రాంచికి వెళ్ళండి. బ్రాంచి మానేజర్ మీకు కావలసిన అన్ని రకాల సహాయం అందచేస్తారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
మీ ఔన్నత్యాన్నికోరే ఉన్నమ మిత్రుడు

IOB-1603 TEL

# నెల్లూరు చుట్టుపక్కల

## విలేఖ్యకుడు

### వీటికి నీరు

పెన్నకు 21 తేది గార్డిగా నీరువచ్చింది. 22 తేది ఉదయం నెల్లూరుఆనకట్టమీద .2 అడుగులున్నాగి. ఎండిపోతున్న పైర్ల ప్రాణం నిలబెట్టుకోవడానికి ఈ నీరు వుప యోగపడుతుంది.

వర్షంమాత్రం లేదు. రోజు పగలే ఎండ కాస్తున్నది.

### వాకాడులో బి. ఇడి. కాలేజి

వాకాడుకు ప్రభుత్వం బి. ఇడి. కాలేజి మంజూరుచేసింది. కాలేజి ఈ సంవత్సరమే ప్రారంభమవుతుందని ఈ వెలాలయలోగా అన్నీవస్తు జరుగు తాయని శ్రీ ఎల్. జనార్దనరెడ్డి చెప్పారు. నూరుసీట్ల కాలేజి ఇది.

జిల్లాలో ఇది రెండవ బి. ఇడి. కాలేజి. నెల్లూరు [illegible]లో తగ్గించిన నూరుసీట్లు ఈకాలేజిద్వారా భర్తీఅవు తాయి. విద్యానగర్‌లో ఆర్ట్సు సైన్సు కాలేజి ఓరియంటల్ కాలేజిఉన్నాయి; ఇది మూడవది. ఒక ఉన్నతవిద్యా సంస్థను సంపాదించిన వాకాడు వారిని అభినందిస్తున్నాము.

### ఉదయగిరిలో స్త్రీ ఘోరహత్య!

ఉదయగిరిలో ఒక గర్భిణీ స్త్రీ పైశాచికంగా హత్యగావించబడినట్లు తెలు స్తున్నది.

ఆమె, భర్తతోటి జనారు మాసాల నుండి ఉదయగిరిలో ఒక హోటల్ నడుపుకొంటున్నదని. ఒకరోజు భర్తలేం సమయం చూచి ఒక ముస్లిం వ్యక్తి ఇంట్లో ప్రవేశించి ఆమెను బలాత్కరించ ప్రయ త్నించాడని, ఆమె ప్రతిఘటించిందని, దానితో అతను ఆమెను చంపి, ఆ ఇంటి లోనే ఆమెను పాతిపెట్టి శవాన్ని సంస్కారంకూడాజరిపాడని, ఆహంతకుడే ఉదయగిరి మూడుకాలువ మైళ్ళలో వున్న ఆమె స్వగ్రామానికి పోయి ఆమె బంధువులకు ఏదో గందరగోళం జరిగిం దని చెప్పి, పరారయ్యాడని తెలుస్తున్నది. హంతకుడు అరెస్టు గావించబడినట్లు చెప్త న్నారు. హత్యగావించబడిన ఆ స్త్రీ ఐదు నెలల గర్భవతి అట.

ఈ హత్యకు సంబంధించిన వివరాలు నెల్లూరు పోలీసువర్గాలలో తెలియలేదు. సవిస్తరంగా మరొకవారం.

### 56 వేలు స్వాహా!

శ్రీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి (పేరూరు) సంబంధించి నెల్లూరు భూమి తనఖాబ్యాంకిలో మంజూరైన 70 వేల రూపాయల ట్రాక్టరు లోను, అతనికి తెలి యకుండా, ఆ బ్యాంకి సూపర్‌వైజర్ ఎం. ఆదెయ్య స్వాహాచేశాడు. ఇందుకు ముంద రాగా 14 వేలరూపాయలు నిలువచేసి ఇన్‌స్టాల్‌మెంట్లు మాత్రం శ్రీనివాసులురెడ్డికి తెల్పియిద్యాడట. అంటే నికరంగా 56 వేల రూపాయలు భోంచేశాడన్నమాట!

శ్రీనివాసులురెడ్డి 1976 లో ట్రాక్టర్ లోనుకు దరఖాస్తుపెట్టి వూరుకున్నాడు; 1977 జూన్‌లో తిరుచనాపల్లిలో శ్రీరామ ఫిలాన్ కంపెనీలో స్వతహతృతో ట్రాక్టరు

—తరువాయి 6 వ పేజీలో



స్టేట్ బ్యాంకి (కావలి) లో 7 తేది సేఫ్ డిపాజిట్ లాకర్సుకు రిబ్బన్ కత్తిరిస్తున్న శేషమహాల్-రంగమహాల్ అధిపతి ఆనం గోపాలకృష్ణారెడ్డి. ఎడమవైపు వున్నవారు బ్యాంకి మేనే జరు ఎస్. ఎస్. ఎస్. మూర్తి.

# ఆనం వెంకటరెడ్డి సంజీవరెడ్డి కలుసుకున్నారు!

"మేము పార్టీమారే ప్రసక్తి లేదు" అన్నారు మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి. అసమ్మతి వర్గీయులకు జనతాపార్టీలో చేరే ఆలోచన ఏమైనావుందా అన్న ప్రశ్నకు శ్రీ వెంకటరెడ్డి పై విధంగా విస్పష్టంగా జవాబు చెప్పారు. అసమ్మతి వర్గీయుల ఆలోచనలు, కార్యక్రమాలు ఏమైనావుంటే అవి తమలో ఒక్కరే పత్రికలవారికి చెప్తా రని, ఎవరికివారు చెప్పరని, అందువల్ల తాను అంతకుమించి చెప్పలేనని శ్రీ వెంకట రెడ్డి అన్నారు.

నెల్లూరులో వుండిన శ్రీ వెంకటరెడ్డితో 21తేది సాయంత్రం మా విలేఖరి ఫోనులో ఇంటర్వ్యూ చేయడం జరిగింది. ఆయన్ను మూడు విషయాలు అడిగాడు మావిలేఖరి. అసమ్మతివర్గంవారికి జనతాపార్టీలో చేరే వుద్దేశ్యం వున్నదా అనేది ఒకటి. 20 తేది నెల్లూరులో ఖాద్దా శ్రీరామమూర్తి, బి. సి. కొండయ్య, తాను జనతాపార్టీలో చేరే విష యంలో మంతనాలు జరిపారని 'ఆంధ్ర ప్రభ'లో వచ్చిన వార్తనుగూర్చినది రెండ వది. మూడవ విషయం — తాను, శ్రీ ఆనం సంజీవరెడ్డి మధ్య జరిగిన సంభాష ణలనుగూర్చినది. ఈ మూడు విషయాల్లో ఆయన సంతృప్తికరంగా సమాధానాలివ్వ లేదు.

మావిలేఖరి ఆయన్ను మరొక విషయం కూడా అడిగాడు. మీరు నెల్లూరునుండి బ్రహ్మానందరెడ్డికి ఫోనుచేసి, ఆయనతో వుంటానని చెప్పినట్టు వదంతిగావుంది, నిజమేనా? అని అడిగాడు. బ్రహ్మానంద రెడ్డిగారికి ఫోనుచేసింది నిజమే. ఆయన మా కాంగ్రెస్ అధినేత. అందువల్ల ఫోను చేశాను, తర్వాత కలుసుకుంటానని చెప్పాను అన్నారు శ్రీ వెంకటరెడ్డి. ఆయన తోటి వుంటానని చెప్పారన్నమాటను వెంకటరెడ్డిగారు ధృవపరచలేదు.

అసమ్మతివర్గంకు సంబంధించి మా విలే ఖరి మరేదో అడగబోయేసరికి– ప్రశ్న మీద ప్రశ్నవేసి నన్ను ఇరకలో దింపా లనిచూస్తున్నావు నేనుదిగను...దిగను... అన్నారాయన!

ఆంధ్రప్రభ వార్తకు సంబంధించి, తాను ఖాద్దా శ్రీరామమూర్తివద్దకు పోయే సరికి ఆయన, బి.సి. కొండయ్య మాట్లాడు కొంటుండివారని, తాను వారితోచేరానని, కొంతసేపు లోకాభిరామాయణం మాట్లా డుకొన్నామని, రాజకీయాల ప్రస్తావన

—తరువాయి 6వ పేజీలో



# కాటంరెడ్డి రామిరెడ్డి

కోవూరు

18-9-77 తేది ఆదివారం రాత్రి 10-20 గంటలకు

స్వర్గస్తులైనారు. వారి

## ఉత్తరక్రియలు

28-9-77 బుధవారం రాత్రి నిలుపు

29-9-77 గురువారం ఎత్తురేపు

కోవూరులో మా స్వగృహమందు జరుగును.

— ఇట్లు —

కాటంరెడ్డి రంగారెడ్డి

కాటంరెడ్డి వెంకురెడ్డి

— కుమారులు.

# అఖిలభారత రైతు సమాఖ్య

## నాల్గవ జాతీయ సమావేశం – తిరుపతి

రైతుసోదరులారా!

ఈ నెల 26, 27 తేదులలో తిరుపతి, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఆడిటోరియంలో అఖిల భారత రైతు నాల్గవ సమాఖ్య జరుగుతుంది.

ఈ సమావేశానికి

రైతుబాంధవుడు, మాజీమంత్రి

**శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి**

ఆహ్వాన సంఘ అధ్యక్షులు

కేంద్ర వ్యవసాయ శాఖామాత్యులు

**శ్రీ భాను ప్రతాప్‌సింగ్**

అధ్యక్షత వహిస్తారు.

కేంద్ర హోం శాఖామంత్రి

**శ్రీ చౌదరి చరణ్‌సింగ్**

ప్రారంభించెదరు.

దేశం నలుమూలలనుండి అధికార, అనధికార ప్రముఖులు, వ్యవసాయ నిపుణులు ఈ సభలో పాల్గొనెదరు. ఎరువులు, విద్యుచ్ఛక్తి సరఫరా వగైరా రైతు సమస్యలన్నీ చర్చించబడును.

ఈ అపూర్వ అవకాశాన్ని రైతుసోదరులు వినియోగించుకొని సభను జయప్రదమొనర్చ ప్రార్థన.

ఇట్లు,

**అభ్యుదయ రైతుసంఘం – నెల్లూరు.**

ప్రతి రూపు ప్రయాణ, భోజన వసతులున్నూ, ఇతర వివరములున్నూ, శ్రీ బెజవాడ కోదండరామరెడ్డి (ఫోను 5... వస్త్రాదేవి విద్యాలయం ఎదురుగా) రంగనాయకులపేట, నెల్లూరు– గారిని కలుసుకో ప్రార్థన.

---

## జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు 25–00 |
| 6 మాసములకు | రు 13–00 |
| విడిప్రతి | రు 00–50 |

కోవూరు డి ము. కోర్టులో

ఇ. పి. నెం. 63/73

సర్టిఫికేటు నెం 22988/ /61 మదనపల్లి మునిసిపాలిటి రిటైర్డ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అండ్ స్పెషల్ ఆఫీసరు

–డిక్రీహోల్డరు

నలగట్ల వెంకటసుబ్బారెడ్డి –జె. డెట్టరు

—యాలం ప్రకటన—

పైనె జరిపిన దావా బాకీగాను యీ క్రింది షెడ్యూలు దావాలా స్థిరాస్తిని పై కోర్టువారి యెదుట తే 3–10–1977 దిన ఉదయం 11 గంటలకైన యాలం వేసెదరు. పాటదారులు పాట పెట్టుకొనేది.

—షెడ్యూలు—

నెల్లూరు డి. వి. జిల్లా, కోవూరు తాలూకా, అల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని నలగట్ల వెంకటసుబ్బారెడ్డి (జె. డి. ఆర్.) కు హక్కు అనుభవంగల 8 వ వార్డులో అసెస్మెంటు నెంబరు 828 పెంకుటిల్లు 251 చ. అడుగులు 8 అంకణముల కాళీస్థలంకు హద్దులు [తూ] యస్. వి. ఎస్. రెడ్డి, ఎస్. వి. రెడ్డిగారల స్థలం [ద] ఎస్. వెంకటరెడ్డి యిల్లు [ప] రోడ్డు [ఉ] ఎస్. వి. ఎస్. రెడ్డి కాళీస్థలం. ఈ హద్దులలోని 8 అంకణముల కాళీస్థలం షుమారు 250 చ. అడుగుల పెంకుటిల్లు.

డి. హో. క్రయం : రు 1000

అమీనా క్రయం : రు 3000

—దబ్బు సుబ్రహ్మణ్యం,

డి. హో. వకీలు

---

## త్వరలో హైదరాబాద్ కేంద్రంనుండి టి. వి. ప్రసారాలు

ఆంధ్రాలో నెల్లూరుజిల్లాలోని నెల్లూరు, గూడూరు, సూళ్ళూరుపేట తాలూకాలవారికి మాత్రము హైదరాబాదు, మద్రాసు, రెండు కేంద్రములనుండి టి. వి. ప్రసారాలు పొందు అదృష్టము.

కాన త్వరపడి

### జనతా ఎంటర్ ప్రైజెస్

వారు నిర్వహించు టెలివిజన్ మరియు మోటారు సైకిల్ సంయుక్త స్కీములో చేరి ఈ క్రిందివస్తువులను పొందండి.

(టెలివిజన్, మోటార్ సైకిల్, స్కూటర్, రెఫ్రిజిరేటర్, టైపురైటర్, మోపెడ్)

**నెలకు రూ. 100 లు లేక రూ. 50 లు**

ఇప్పటివరకు మా సంస్థ నెలకు రూ. 5,000 చొప్పున 8 నెలలకు రూ. 40,000 ప్రైజులు, నెలకు రూ. 30,000 చొప్పున 8 నెలలకు రూ. 2,40 000 అప్పులు (1 రూపాయ వడ్డితో రూ. 5,000 లేక రూ. 2500 లు చొప్పున 58 మందికి) ఇచ్చుట జరిగినది.

**గమనిక:** క్రొత్తగా చేరుసభ్యులు వారుచేరిన నెలనుండి నెలకు రూ 100 లేక రూ. 50 లు చెల్లించవలయును. క్రొత్తసభ్యులకు ముందుజరిగిన "డ్రా" లకు సంబంధముండదు. క్రొత్తగా చేరువారికి వారుచేరిన నెలనుండి, వారి స్కీము ప్రారంభమగును.

—: పూర్తి వివరములకు :—

### జనతా ఎంటర్ ప్రైజస్

జె. వి. ఆర్. బిల్డింగ్స్

రూమ్ నెం, 12, ట్రంకురోడ్డు, నెల్లూరు.

---

# కూకటి సుందరరామిరెడ్డి

రామలింగాపురం – నెల్లూరు.

తే 9–9–1977 ది శుక్రవారం రాత్రి 11 గంటలకు స్వర్గస్థులైనారు.

వారి

## ఉత్తర క్రియలు

**తే 20–9–77 ది నిలుపు**

**తే 21–9–77 ది ఎత్తురేవు**

నెల్లూరు రామలింగాపురంలో మా స్వగృహమందు జరుగును.



జననం : 12-7-1904

మరణం : 9.9.1977

ఇట్లు,

కొండూరు రాజమ్మ
పొలనాకుప్పం సీతారామమ్మ
పోలంరెడ్డి బుజ్జమ్మ
చిట్టమూరు సుగుణమ్మ

—కుమార్తెలు.

కూకటి పాపిరెడ్డి
కూకటి రామచంద్రారెడ్డి
కూకటి సుధాకరరెడ్డి

—కుమారులు.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)